
# 'ఆఫీసర్ శరణం గచ్ఛామి'

అప్పుడే జాయినింగ్ రిపోర్టు సబ్మిట్ చేసి తన సీటులో కూర్చున్న రఘునాథ్‌కి టేబుల్ మీది ఫైళ్ళు చూడగానే శరీరమంతా ముచ్చెమటలు పట్టింది. అందరూ ఎవరి పనుల్లో వారు నిమగ్నులయ్యారు. తను చెయ్యవలసిన వర్క్‌ని గురించి తనకింకా తెలియదు. ఆఫీసు వాతావరణాన్ని పరిశీలిస్తూ కొద్ది క్షణాలు నిమిషాల పాటు అలాగే వుండిపోయాడు రఘునాథ్.

మరో ఇరవైమంది స్టాఫ్, యిద్దరు లేడీ టైపిస్ట్‌లతోసహా నిశ్శబ్దంగా పనులు చేసుకుంటున్నారు. ఎక్కడి వారు అక్కడ వుండి ఏ విధమైన అలజడి రాకపోయేసరికి రఘునాథ్‌కి విసుగనిపించింది. ఆఫీసులో సరదాగా మాట్లాడుకుంటుంటారే! ఎవ్వరినోరూ పెగలడం లేదేం చెప్మా! ఆఫీసరు బహుశా "స్ట్రిక్ట్ పెర్సన్" అయివుంటాడు. అయివుంటాడేమిటి! "స్యూర్లీ స్ట్రిక్ట్ పెర్సన్". "జాయినింగ్ రిపోర్టు సబ్మిట్" చెయ్యడానికి అతని గదిలోనికి ప్రవేశించేసరికి తన వైపు ఎలా చూసాడనీ ...మొదలే తన కాళ్ళు ఒణికిస్తున్నాయ్.. అందులో అనుమానాలు ఎగురవేస్తున్న అతని రూపం రుద్రకాళీ అవతారంలా అనిపించింది తనకు....అప్పుడే తన ఆఫీసు కొలీగ్స్‌కి రావడంతో ఆలోచనలకు స్వస్తి చెప్పవలసి వచ్చింది.... ఆఫీసులో చేయవలసి పని అతను చెప్పేసరికి రఘునాథ్‌కి బోర్ అనిపించింది....రాను రాను అదే అలవాటు అవుతుందిలే అని సరిపుచ్చుకున్నాడు. ఫైళ్ళుతీసి శ్రీకారం చుట్టి ఏదో వ్రాయటం మొదలుపెట్టాడు...."లంచ్ టైమ్"కోసం రఘునాథ్ కళ్ళన్నీ చూస్తున్నాయి ........ "లంచ్ టైమ్" అయింది....అందరితోపాటు రఘునాథ్ కూడ "కేంటీన్"కు వెళ్ళి "మీల్స్" తీసుకున్నాడు "కొలీగ్స్" అందరూ తనవైపు చూస్తున్నారుగాని ఒక్కరూ పలకరించి పరిచయం చేసుకోపోవడంతో ఒంటరితనంలోవున్న బాధ అర్థమైంది రఘునాథ్‌కి....ఎవ్వరైనా తెలిసినవాళ్ళుండి పరిచయం చేసినా బాగుణ్ణు అనిపించింది ... భోజనం అయిన తర్వాత మళ్ళా ఆఫీసువర్క్‌లో మునిగిపోయాడు.... అతికష్టంగా ఆఫీసు గోడగడియారం అయిదు గంటలు కొట్టేసరికి రఘునాథ్‌కి పోయినప్రాణం తిరిగి వచ్చి



## కూర్మానవెంకటసుబ్బారావు

నట్లయింది. ఈ మధ్య తను పడుకునే ఆరుగంటల సమయంలోతప్ప మిగతా సమయంలో తిరుగుతూనే వుండే వాడు. ఈ ఒక్కరోజు ఆఫీసులో కూర్చోవలసి వచ్చేసరికి పంజరంలో బంధించిన చిలుకలా ఫీలయ్యాడు,

ఆఫీసరు కరెక్ట్‌గా అప్పుడే బయటకు వెళ్ళడం, వెళ్తూ వెళ్తూ అందరి వైపు చూడడం రఘునాథ్ గమనించాడు. టైమ్ అయిపోయినా ఆఫీసు వర్క్‌మీదఎంతో "యింటరెస్ట్" వున్న వాళ్ళలా ఎవ్వరూ పనుల్లోనుంచి లేవలేదు ... అతను బయటపడిన అయిదు నిమిషాలకు "అమ్మయ్యా!" అంటూ ఎవరి బీరువాలు వాళ్ళు సర్దుకోవడం మొదలుపెట్టారు. అంతవరకూ ఆ గదిని ఘోషతోనింపి చెవులు చిల్లులు చేసే టైప్ మెషిన్స్ నిశ్శబ్దంగా వూరు కున్నాయి.

ఫ్రెండ్సందరూ మాట్లాడుకోవడం మొదలుపెట్టారు .. ఒక్కొక్కరూ ఒక్కోలా అంటున్నారు ..." ఈ దూర్వాసుడు వున్నంతవరకూ మనకు శాంతి లేదురా భాయ్!"

"ఏం చేస్తాంరా! మన ఖర్మకొద్దీ దొరికాడు. ఎంత చంపుకు తింటు న్నాడురా మనల్ని."

"ఒరేయ్ మనలాంటి వయసులో వున్న కుర్రాళ్ళ ఆనందాన్ని నాశనం చేస్తున్న యీ ముసలి వెధవ ...."

"మధ్యలో ఆపేసాడు పద్మనాభంని యిమిటేట్ చేసే ఓ ఫ్రెండ్ కనెక్షన్ అందక .. అందరూ గొల్లున నవ్వారు .వాళ్ళతో శ్రుతి కలిపారు ఆ యిద్దరు లేడీ టైపిస్ట్స్....

వాళ్ళమాటలు వింటూ రఘు తన పని పూర్తిచేసి టైముచూసుకున్నాడు. అయిదుగంటల పదిహేను నిమిషాలైంది. బయలుదేరాడు ... ఎపాయింట్ మెంట్‌లోజాయిన్ అయిన మొదటిరోజు ఎంత కష్టంగా నడుస్తుందో యీ రోజు అనుభవం నేర్పింది తనకు ... నిన్నటివరకూ వుద్యోగంలేదని విచారించే తను ఇవాల్టితో వుద్యోగం మానివేయాలని

పిస్తోంది... ఒకవారం రోజులు సెలవు పెట్టి ఆఫీసుకు వెళ్ళకుండా వుండి పోయినా బాగుణ్ణు అనిపించింది. అప్పుడే సెలవు పెడితే లీవ్ గ్రాంట్ అవుతుందో లేదో అన్న అపనమ్మకం కలిగింది. "లాడ్జ్"కి చేరుకున్నాడు.... ఆ రోజు రాత్రంతా చీకాకుగానే గడి చింది.

రఘునాథ్ ఆఫీసులో జాయిన్ అయి ఏడురోజులైంది.. ఇంతవరకు వర్క్ బాగా చేసుకుపోగలుగు తున్నాను అన్న తృప్తికలిగింది రఘునాథ్ కి .. ఆ దినం మధ్యాహ్నం పన్నెండు గంటలకు ప్యూన్ తెచ్చియిచ్చిన "మెమో" చూసేసరికి రఘునాథ్ గుండెల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పరిగెత్తు తున్నట్లనిపించింది. ఒళ్ళంతా కంప మెత్తి చెమట పట్టింది. "మైగాడ్" అప్పుడే "రిమార్క్" అప్రయత్నంగా అతని నోటినుండి మాటలు వెలు వడ్డాయి. తను చేసిన తప్పేమిటో తనకు అర్థంకావడంలేదు. ఈ వారం రోజులు తను ఎంతో శ్రమ తీసుకొని పనిచేసుకొని పోతున్నాడు. రఘునాథ్ కి తల దిమ్మెత్తింది .... మరి పనిచేయ బుద్ధికాలేదు. మెమో యిస్తూండగానే ప్యూన్ చెప్పాడు "సాయంత్రం ఆఫీసు నుండి వెళ్ళిపోయేముందు బాబుగారు ఒకసారి కలవమన్నారని" .... మెమో అందిన రెండురోజుల్లో తగినకారణం కాగితంద్వారా తెలుపమనివుంది. రఘు నాథ్ కి భయంపట్టుకుంది.

సాయంత్రం అయింది. ఆఫీసరు రమ్మన్న మాటలు గుర్తుకొచ్చింది.

గుండె పట్టుకుంటూవెళ్ళి ఆఫీసరు ఎదుట చేతులు కట్టుకొని నుంచున్నాడు ఒణికేకాళ్ళను అతికష్టంగా సరిచేసు కుంటూ .... కొంతసేపటికి ఆయనే పలకరించాడు.

"మిష్టర్ రఘునాథ్ మీరు క్రొత్తగా అప్పాయింట్ అయ్యారుకదూ !" తన ముఖం చూడకుండానే వచ్చిన ఆ ప్రశ్నకు విస్తుపోయాడు.

"అవునుసార్ !" గొంతు ఒణి కింది.

---

• హాలీవుడ్ సినీతార ఒకామె విదేశ పర్యటనకై దరఖాస్తుచేయగా అక్కడున్న గుమాస్తా 'ఫారం' తీసుకుని .

గుమాస్తా : "వృత్తి"?

సినీతార : 'చలన చిత్ర నటి' ని.

గుమాస్తా : "వివాహమైందా" ?

సినీతార : అయింది ! కాబోతున్నది ! !

"మీరు ఆఫీసులో పని సరిగ్గా చేస్తున్నారా"?

"చేస్తున్నాను" అన్నాడు తనుచేసిన తప్పు తెలియక .... తప్పు తెలిస్తే ఎక్స్క్యూజ్ చెప్పుకునేవాడు.

"ఏమిటి చేస్తున్నారు. మీ పనిలో "నెగ్లిజెన్స్" కనబడుతుంది"...ఆయన కోపంగా చూస్తూ చెప్పసాగాడు .. రెండురోజులక్రితం మీ దగ్గరనుండి వచ్చిన ఫైళ్ళు పంపించమన్న సమయానికి రెండుగంటలు ఆలస్యం అయింది కాకుండా అందులో ఎకౌంట్స్ కూడా సరిగాలేవు. ఒక పేజిలో వ్రాయాల్సింది యింకో పేజీలో వ్రాసారు" అంటూ ఆ ఫైలు తనముందు వేసాడు .

అప్పుడు గుర్తుకొచ్చింది రఘునాధ్‌కి.... అది నిజమే! ఆ దినం రెండుగంటలు ఆలస్యం అయింది ఆఫీసుకు వచ్చేసరికి . ఆఫీసరు దగ్గరనుండి పిలుపు రాకపోవడంతో ఆ దినానికి గండం గడిచిందని తృప్తి పడ్డాడు. ఆఫీసుకు ఆలస్యంగా రావడం వలన పని వుండిపోయింది, ఆ గాబరాలో త్వరగా చేయవలసి వచ్చింది. రెండుగంటలు ఎక్కువ తీసుకున్నా కూడా ఎకౌంట్స్ తేలికాలేదు . ఆఫీసరు పట్టుకున్నతప్పు రఘునాధ్‌కి అర్ధమైంది అప్పుడు తెలిసింది ఆఫీసరు ఎంత స్ట్రిక్ట్‌గా వున్నాడో ... రెండురోజులక్రితం పనిలో తప్పు చేస్తే యీ దినం దానికి రిమార్క్ వచ్చింది.

"సార్ క్షమించండి .... తప్పయిపోయింది .." సిగ్గుగా తలవంచుకొని అన్నాడు తను.

"క్షమించండి" అని తప్పించుకోవడం కాదు . .పని కేర్‌ఫుల్‌గా వుండాలి, వెళ్ళండి .అవి సరిచేసుకొని తీసుకురండి" అన్నాడు....

అంతే తను బయటకు వచ్చేసరికి గుండె తనస్థానంలోకి వచ్చినట్లయింది. అందరి ముఖాలు తననేపట్టి చూస్తున్నాయి. లేడీ టైపిస్ట్సకూడా పని మానేసి చిరునవ్వులు చిలకరిస్తూ తనవైపే చూడసాగారు. రఘునాధ్‌కి చాలా కోపంవచ్చింది. తోటి వుద్యోగికి అపాయం జరిగితే సానుభూతి చూపకుండా నవ్వులు చిలకరిస్తున్నారు....వీళ్ళకు రిమార్కులురావా?"

ఆ ఫైలు తీసుకువెళ్ళి కుర్చీలో కూలబడ్డాడు.

తన మెదడు మళ్లా ఆలోచనలతో నిండిపోయింది ఆఫీసులో అలజడి ఎక్కువవడంతో ఆలోచనలనుండి తేరుకున్నాడు. . ఆఫీసరు వెళ్ళిపోయుంటాడని వూహించి ఫైళ్ళన్నీ బీరువాలో సర్దినడక సాగించాడు.

మిత్రులందరూ అప్పుడే ఆఫీసు నుండి బయటపడ్డారు.

"ఏమండి రఘునాధ్‌గారూ !" ఎవరో పిలవడంతో అటువైపుగా తల త్రిప్పాడు....అప్పుడే ఆ గుంపంతా తన దగ్గరికి వచ్చి ఆగింది. ఆ పిలిచిన

తనే అన్నాడు మళ్ళా "ఈ దినం శుభలేఖ వచ్చిందనుకుంటాను."

తనకేం అర్థంకాలేదు ...మిత్రు లందరూ గొల్లున నవ్వారు.

"అదే సార్ రిమార్క్" ఎవరో వివరించి చెప్పారు.

ఆ మాట వినేసరికి రఘునాథ్ ముఖం కుంచించుకు పోయింది."

"మరేం ఫర్వాలేదు లెండి .. హేళన చేస్తున్నామని మీరేం బాధపడ వలసిన అవసరంలేదు. అది మొదటి సారిగా రావడం మామూలే !


వాళ్ళ మాటలు అర్థంకాక తబ్బిబ్బ వుతూ చూడసాగాడు.

"సారీ రఘునాథ్‌గారూ మీతో చెప్పాలనుకున్నాం మీకో రిమార్క్ రాబోతుందని ..మాకేం జోస్యం తెలుసు ననుకుంటున్నారా? నో నో, అదేంకాదు.... యీ ఆఫీసులో ఎక్స్‌పీరియన్స్ ఈ ఆఫీసులో జాయిన్ అయిన వారంరోజుల లోపల ఒక రిమార్క్ రావటం మామూలే . ఇంక మీరు అదృష్టవంతులే....మాకైతే రెండు మూడు రోజులకే వచ్చాయి.

రఘునాథ్ గుండె స్థాయికివచ్చింది అంతా విన్నతర్వాత అనుమానంగా అన్నాడు. "మనం తప్పు చేస్తే రిమార్క్ రావడంలో తప్పే ముందండి."

"అయితే మీరు నిజంగా తప్పు చేశారా ?"

"అవును."



"సరేలెండి....ఇక నుండైనా కోలు కుంటారని చెబుతున్నాం ఈ ఆఫీ సరు ఘటికుడు....ఇంకో రిమార్క్‌తో చెప్పా చెయ్యకుండా పూస్ట్ చెయ్య గలడు ...జేస్తాకు కూడ .... అలా అప్పుడే చాలామందికి చేసాడు. అది గమనించుకుంటారనే ఆశిస్తున్నాం.... ఇక మా పరిచయం మీతో కలుగలేదు గనుక మిమ్మల్ని పరిచయం చేసు కుంటాం . తరువాత మీ వివరాలు చెప్పండి...."

ఒకరి కొకరు పరిచయం అయ్యే సరికి చాలా టైమయ్యింది.

అందరూ కలిసి నడక సాగించారు. రఘునాథ్‌కిమాం ఏదోవెలితిగానే వుంది తనకి వెగ్గా వెతగ్గా దొరికిన వుద్యోగం యిది. దీన్ని తను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలనుకున్నాడు ఇతే

పోతే తన గతేంకాను. మళ్ళీ యీ జీవితంలో తను వుద్యోగం సంపాదించ గలడా? రఘునాధ్‌కి గుండెదడ పట్టుకుంది. మిత్రులు సలహా యివ్వనే యిచ్చారు. జాగ్రత్తగా వుండదలచుకున్నాడు యికనుండి.

రిమార్క్ వచ్చిన మరునటిరోజు నుండి ఆఫీసుపని సక్రమంగా నిర్వర్తించుకు పోతుండేవాడు ఏ లోపం రానివ్వకుండా. ఆఫీసులో మిగతా క్లర్క్స్ ఆఫీసర్ స్ట్రిక్ట్ బిహేవియర్ మీద వ్యాఖ్యానాలిస్తుండేవారు. ఇష్టంలేని వాళ్ళు తిడుతుండేవారు రఘునాధ్ మాత్రం వాళ్ళ మాటలు వినకుండా తన పనేదో తను చేసుకు పోయేవాడు.

రఘునాధ్ ఆఫీసులో క్రొత్తగా ఎప్పాయింట్ అయిన తర్వాత రెండు జీతాలు తీసుకున్నాడు రెండో జీతం తీసుకొని ఎన్నాళ్ళోకాలేదు. ఆఫీసులో చాలామంది పరిచయం అయ్యారు, కాని ఎవ్వరితోనూ ఎక్కువగా ఫ్రెండిషిప్ పెట్టుకోలేదు. ఆఫీసు విషయాల్లో క్లర్క్స్‌కి తనకి పడేది కాదు....ఆఫీసరు లేని సమయాన ఏదో నెపంపెట్టి ఆయన్ని తిట్టేవారు...రఘునాధ్, అతనూ మనలాంటి వుద్యోగేనని మనకంటే సుపీరియర్ గనుక మనం రెస్పెక్ట్ యివ్వడంలో తప్పు లేదని అతని విషయంలో చెడుగా మాట్లాడడం తప్పని చెప్పేవాడు.

మిత్రుల ధోరణికి రఘునాధ్ ధోరణికి వ్యతిరేకత కనబడేది....రఘునాధ్ వాళ్ళ విషయాలు పట్టించుకోక తన పనేదో తను చేసుకు పోతుండేవాడు.

రెండు నెలల పదిహేను రోజుల తర్వాత రఘునాధ్‌కి మరో మెమో వచ్చింది. ఆ మెమో చూచేసరికి రఘునాధ్ గుండె ఆగిపోయింది. కొంత సేపటివరకు ప్రాణం పోయినట్లనిపించింది. తన ప్రాణం మళ్ళాగూటిలోకి వచ్చేసరికి చాలాసేపయింది. "ఈ దెబ్బతో తన వుద్యోగం వూడిపోవడం ఖాయం. తను చేసిన తప్పేమిటో ఎంత బుర్ర పగలకొట్టుకున్నా రఘునాధ్‌కి అర్థంకాలేదు. ఏదో వుందొచ్చు అనుకున్నాడు ఆఖరికి. మొదటి రిమార్క్ వచ్చినప్పటినుండి తను ఆఫీసులో ఎంతో జాగ్రత్తగా వుంటున్నాడు. ఏ పనిలో కూడా అశ్రద్ధ చూపకుండా ఏరోజు పని ఆరోజు చేసుకుపోతూ అవసరమైతే శలవు రోజులోకూడా వచ్చి పని చేసేవాడు. రఘునాధ్‌కి ఆ మెమో పట్టుకునేసరికి చెయ్యి గజగజ ఒణికింది ఆఫీసులో అందరి కళ్ళూ తన చేతిలో మెమోని పరిశీలిస్తున్నాయి. మిత్రులందరూ కళ్ళతోనే సానుభూతి చూపసాగారు. రఘునాధ్‌కి మాత్రం ఏడుపొచ్చినంత పనైంది. మనస్సంతా వికలమై పోయింది.... ఈ ఉద్యోగం దొరకడంతో తను ఎంతో అదృష్టవంతుణ్ణి

అయ్యో అనుకున్నాడు.... ఇకనుండి తన కుటుంబానికి ఏలోటూ రాదను కున్నాడు. కాని ఏమిటి? నా గుండెల్లో ఒక బాకులా వచ్చి పడింది... ఛీ! యీ జీవితం వుంటే ఏమిటి? లేకపోతే ఏమిటి? అసలు యీ కాలంలో న్యాయాన్యాయాలు ఎక్కడున్నాయి? నిజంగా తను అంత చెయ్యరాని తప్పేం చేసాడు. ఏనాడైనా ఆఫీసరుని చాటున తిట్టాడా? ఆఫీసులో కూడా తనేం తప్పుపని చెయ్యలేదే? తన కెందుకింత అన్యాయం జరిగింది. తన మీద ఎందుకింత కక్ష కట్టాడా భగవంతుడు. రఘునాథ్ కళ్ళు నీళ్ళ పర్యంతం అయి వర్షించాయి. ఇక తనకు బ్రతుకుబాట లేదు. ఈ నీ ప్రపంచంలో మరి జీవించలేడు .. తనుమరి జీవించలేడు. ఈ విసంతో తనజీవితం సరి.

అయిదు గంటలు కొట్టడానికి యింకా అయిదు నిమిషాలు టైముంది. మెల్లగా నడుచుకుంటూ ఆఫీసరు గదిలో అడుగుపెట్టాడు. తీరిగా ఆఫీసరు ఏదో వ్రాసుకుంటున్నాడు. ఆ సమయంలో అతన్ని చూస్తుంటే రఘునాథ్ కి హేండ్ గ్రెనేడ్ విసిరి చంపేద్దామనిపించింది.... తపిదీర కత్తితో ఒకపోటు పొడిచి పరారై పోదామనిపించింది. చెయ్యాలి! ఏదో ఒకటి చెయ్యాలి.... ఇన్నాళ్ళు తన స్నేహితులు ఆఫీసులో ఏవేవో మాట లంటుంటే వుద్యోగంలో వచ్చే సాధక బాధకాలు మననం చేసుకుంటూ వూరుకో మనేవాడు తను... మరీనాడేమైంది.... .... తన మీదే పిడుగులా పడ్డాడు. రఘునాథ్ లో కోపం ఆకాశమంతెత్తుకు ఎగిసింది. దగ్గరలో ఏదైనా మారణాయుధం కనబడితే విసిరి తన కసి తీర్చుకోవాలనుకున్నాడు. కానీ ఏదీ లేదే, .రఘునాథ్ కళ్ళు ఎరుపెక్కి తీవ్రంగా జ్వలించాయి. శరీరమంతా వణికి పోసాగింది... పిడికిలి బిగుసుకుంది.

"మిస్టర్ రఘునాధ్, వచ్చావా?"

"ఆఁను సార్" అన్నాడు అప్రయత్నంగా అతను మాట్లాడేసరికి కోపం పటాపంచలై పోయింది.

ఆ తరువాత తను వ్రాసిన రాజీనామా పత్రం ఆయన చేతికి యిచ్చాడు. కళ్ళు చెమ్మగిల్లాయి . బయటకు కనబడకుండా ఒత్తుకొని.

"వస్తాను సార్" అంటూ నిస్పృహతో వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

---

* డైరెక్టర్ : "మేరీ, నీ కోసం, 'నెట్స్' చిత్రంలో 'భలే' పధకం వేస్తున్నా!

మేరీ : "సారీ! ఈ పాయింట్లో నాకు తీరిక లేదు!"

ఆఫీసరు అంతా చదువుకున్నాడు.

"మిస్టర్ రఘునాధ్" -పిలుపు విన బడి వెనుదిరిగాడు రఘునాధ్.

"వెళ్ళిపోతున్నారా ?"

"అవును సార్" కంఠం గాద్గది కంగా వుంది.

"ఎక్కడికి వెళ్తారు ?" అతను వేసిన ప్రశ్న రఘునాధ్‌కి ఆశ్చర్యం తోపాటు కోపం తెప్పించింది. తన యిష్టంవచ్చిం దగ్గరికి తను పోతాడు. ఆ సంగతి అడగడానికి ఆయనెవరు ? ఆ యనేం తన జీవితంమీద అధికారం చెలాయిస్తున్నాడా ?

"ఎక్కడి కెళ్తానో తెలియదు సార్ ?"

"నాకు తెలుసు, మీ రెక్కడికి వెళ్తారో ?"

"నో సార్, మీరు తెలుసుకోలేరు. "రఘునాధ్ ముఖం స్వేదం వర్షిం చింది. కంఠం తీవ్రంగా వుంది.

"తెలుసుకోగలను. ఇప్పుడు మీరు స్టేషన్‌కు వెళ్ళబోతున్నారు."

"అంత దూరం అవసరం లేదు సార్."

"మరేం చేస్తారు ?"

"సార్ ఈ ప్రపంచం విడిచిపెట్టి పోడానికి ఎన్నో మార్గాలున్నాయి .... కాని యిప్పట్లో న్యాయం, ధర్మం వీటిని వెతుక్కోడానికి సరియైనదారులు లభ్యం కాకుంటున్నాయి. మనుష్యుల్లో మంచి, మానవత్వం నశించి రాక్ష సత్వం ఎక్కువవుతోంది." రఘునాథ్ కంఠంలో ఉద్వేగం హెచ్చయింది

"రఘునాధ్ మీరేమంటున్నారో మీకు తెలుస్తుందా ?"

"తెలిసే అంటున్నాను సార్"

"అయితే మీరనేదేమిటి ? ప్రపం చాన్ని విడిచిపెట్టి వెళ్తానంటున్నా రేమిటి ?"

"అవును సార్ ! యీ పరిస్థితుల్లో గత్యంతర మేముంది. ఎన్నాళ్ళనుండో కాళ్ళు అరిగిపోయేటట్టు ఉద్యోగం కోసం రాత్రి పగలు అనకుండా తిరి గాను. ఈనాటికి నా అదృష్టం బాగుంద నుకున్నాను కాని యింతలో...."

"మిస్టర్ రఘునాథ్‌గారు మీరు పొరబడుతున్నారు ?"

"ఒకప్పుడు అలానే అనుకున్నాను సార్ .. ఈ ప్రపంచంలో అనుభవించ

---

(చిత్తుగా త్రాగి)

* మొ. వా : నీ భార్య ఎటువంటిది గా బ్రదర్ ?

రెం. వా : "ఆమె దేవత. అంతే"

మొ. వా : "అదృష్టవంతుడవు. నా భార్య ఇంకా బ్రతికేవున్నది !"

వలసిన హాయి, ఆనందం ఎంతో ఉందనుకున్నాను. నేటితో అవిలేవని పిస్తుంది. అవన్నీ అందని ద్రాక్షపళ్ళని పిస్తుంది"


"రఘునాథ్ మీ మతి స్థిమితం తప్పినట్టుంది ..అలా కూర్చోండి"

"మరెందుకు .వస్తానుసార్"

"నో నో ! కూర్చోండి." రఘునాథ్ కుర్చీలో నిస్సత్తువగా కూలబడ్డాడు ..

"రఘునాధ్‌గారూ, జీవితంలోనిరాశ ఎప్పుడు కలుగజేసుకుంటే మనిషి తక్షణమే పతనానికి దారి తీస్తున్నాడని యిట్టే చెప్పవచ్చు. ఎప్పుడూ నిరాశ పడకూడదు. మీ కిచ్చిన మెమో చూశారా ? ఇదిగో మీ కివ్వవలసిన మెమో ఇది. అదికాదు." అంటూ యింకో కాగితం తీసి యిచ్చాడు.

రఘునాధ్‌కి ఆ కాగితం చూసే సరికి ఆశ్చర్యం, ఆనందం పైకి వచ్చాయి. ఒక్కసారి తను స్వర్గ లోకంలో వున్నట్లనిపించింది.





రఘునాథ్‌లో కలిగిన ఆనందం, చిరునవ్వు చూసి ఆఫీసరు కళ్ళజోడు సరిచేసుకున్నాడు. తనో నవ్వు నవ్వుకున్నాడు.

"రఘునాధ్ మీకు ప్రమోషన్ యిస్తున్నాం. మీరు ఏడు గంటల ట్రెయిన్‌కి విజయవాడ బయలుదేరి వెళ్ళండి."

"సార్ ! ఏమిటి సార్ ? నిజంగా నాకు ప్రమోషన్ యిస్తున్నారా ?" ఆనందం పట్టలేక మళ్ళా అడిగాడు రఘునాధ్.

"అవును....కాని రఘునాథ్ గారు ఒక విషయం గుర్తుంచుకోండి...మీకు మొదటిసారిగా రిమార్కు పంపించాను కదూ ! అది మీరు యికముందు కేర్ ఫుల్‌గా వుండాలనే అందులో . మీరు చేసిన తప్పుకూడా అంతగాలేదు. రఘునాథ్‌గారూ ఆఫీసరు స్ట్రిక్ట్‌గా వుండకపోతే ఆఫీసులో పనులు జరగవు, భవిష్యత్తులో మీరూ ఒక ఆఫీసరు అయితే మీకే తెలుస్తాయి ఆ సాధక బాధలు. పనులు ఎప్పుడూ యింటరెస్ట్ తీసుకొని చెయ్యాలి. అందుకే రిమార్క్సు పంపిస్తుంటాం. మీరు బాధ్యతతో చేస్తున్న పని నాకు నచ్చింది. విజయవాడలో ఒక పోస్టు ప్రమోషన్‌కి ఖాళీగావుంది. ఈ ఆఫీసులో మీరు తప్పించి పనిలో శ్రద్ధ చూపేవారెవరూ కనబడలేదు నాకు. మీరు మాత్రం ఒక పని చెయ్యవలసి వుంటుంది. మీ స్నేహితుల దగ్గర




యిది రిమార్కుగానే వుంచండి. ఈ సాయంత్రమే మీరు విజయవాడ ట్రైన్ కేచ్ చెయ్యండి. ఇదొక్కటే మీరు నమ్మకంతో చేయవలసిన పని. మీ ప్రమోషన్ విషయం తెలిస్తే అందరూ బాధ పడతారు. వాళ్ళలో ప్రమోషన్ యివ్వాలంటే ఒక్కరి పనీ సేటిస్‌ఫేక్షన్‌గా లేదు ...

"సార్, చాలా సంతోషం సార్! నా జీవితంలో మరువరాని రోజిది. నిజంగా నాకు ఉద్యోగం పోతుందని మిమ్మల్ని మనసులో ఎంతో చెడ్డగా వూహించుకున్నాను. నన్ను క్షమించండి.... మీ మేలు జన్మలో మరువలేను. నమస్తే" అంటూ బయటకు వచ్చి భారంగా వూపిరి తీసుకున్నాడు. రఘునాథ్ ... మిత్రులందరూ తనని చూసి విచారవదనులై వుండడం రఘునాథ్ ప్రమోషన్ తెచ్చిన రిస్క్‌కి చాలా బాధపడ్డాడు. ఈ విషయం తన స్నేహితులతో చెప్పాలని వుంది కానీ ఆఫీసరుగారు పెట్టిన రిస్క్ తనని నడిసముద్రంలో నావలా వించో పెట్టింది.... రఘునాథ్ తన మిత్రుల వైపు చూస్తూ తనూ బేలమొహం వేశాడు.